# పత్రికా ప్రకటన

## వివింఆర్డిఏ బాలల పోటీలకు భారీగా వచ్చిన విద్యార్థులు

## పిల్లల్లో పోటీ తత్వాన్ని పెంచడానికే పలు పోటీలు

వివింఆర్డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు

వివింఆర్డిఏ, నవంబర్ 8: పిల్లల్లో పోటీ తత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంచడానికే పలు పోటీలను నిర్వహిస్తున్నామని వివింఆర్డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు తెలిపారు. వివింఆర్డిఏ ఆధ్వర్యం లో బాలల ప్రాంగణం లో నిర్వహించిన పోటీలను శుక్రవారం చైర్మన్ ప్రారంభించారు. శుక్రవారం స్పెల్ బీ, క్విజ్, వక్తృత్వ పోటీలను నిర్వహించగ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి పెద్ద సంఖ్య లో విద్యార్థులు పాల్గొన్నారు. పండిత్ జవాహరలాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలంకరణ గావించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఇలాంటి పోటీల ద్వారా ఒకరి నుండి ఒకరు స్ఫూర్తి పొందడమే కాక పిల్లల ప్రతిభా పాఠవాలను వెలికి తీయవచ్చుననే అభిప్రాయంతో కమిషనర్ కోటేశ్వర రావు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. అనంతరం పిల్లలతో ముచ్చటిస్తూ వారికి కొన్ని ప్రశ్నలు వేస్తూ వారితో వుల్లాసంగా గడిపారు. ఈ పోటీలు జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వర రెడ్డి పర్యవేక్షణ లో జరిగాయి.

శనివారం జానపద, సెమీ క్లాసికల్ గ్రూప్ డాన్స్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు జరుగుతాయని, ఇప్పటికే నమోదు చేసుకున్నవారు మాత్రమే హాజరు కావాలని మెట్రోపాలిటన్ కమిషనర్ పి. కోటేశ్వర రావు స్పష్టం చేశారు. ఈ పోటీలు ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతాయని, డాన్స్ అభ్యర్థులు మేకప్ లతో రావాలని అన్నారు. డ్రాయింగ్ జూనియర్స్, సీనియర్స్ కు డ్రాయింగ్ షీట్స్ సరఫరా చేయడం జరుగుతుందని, మిగిలిన మెటీరియల్ అభ్యర్థులు తెచ్చుకోవాలని అన్నారు.వ్యాస రచన పోటీలకు గాను పేపర్లు సరఫరా చేస్తామని, పెన్ను, పాడ్ తెచ్చుకోవాలని స్పష్టం చేశారు.

జారీ: పి. ఆర్.ఓ, వివింఆర్డిఏ